RNI No: APTEL /25/A2860

సీమ వార్త సాయంకాలం

అనంతపురం | సంపుటి : 1 | సంచిక : 83 | పేజీలు : 4 | గురువారం 24 సెప్టెంబర్ 2026 | ఎడిటర్ : బీరే ఈశ్వరయ్య | వెల : 2/-



నీట్ పీజీ-2026 ఫలితాలు విడుదల..

అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న ఫలితాలు, ర్యాంకుల వివరాలు

వివిధ కేటగిరీలకు క్వాలిఫైయింగ్ కటాఫ్ స్కోర్లను ప్రకటించిన బోర్డు

అక్టోబర్ 1 నుంచి స్కోర్‌కార్డులు, ఆన్సర్ కీ డౌన్‌లోడ్‌కు అందుబాటులో

మంచి అభ్యర్థులను గుర్తించాలి



స్థానిక సంస్థల ఎన్నికలు.. అభ్యర్థుల ఎంపికపై జగన్ కీలక సూచనలు

స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు పూర్తిగా సిద్ధం కావాలన్న జగన్

ఎన్నికలపై పార్టీ రీజనల్ కో-ఆర్డినేటర్లతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం

ప్రజాదరణ కలిగిన మంచి అభ్యర్థులను గుర్తించాలని ఆదేశం

ఏ ఒక్క అధికారి కూడా అశ్రద్ధ వహించకూడదు

- భారీ వర్షాలు.. జిల్లాల కలెక్టర్లకు కీలక ఆదేశాలు జారీ చేసిన చంద్రబాబు
- వర్షాలు తగ్గుముఖం పట్టేంత వరకు ఏ అధికారి కూడా అశ్రద్ధ వహించకూడదన్న చంద్రబాబు
- లోతట్టు ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలి
- ఆహారం, మంచినీరు, వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంచాలి
- ఎక్కడా ప్రాణ, ఆస్తి నష్టం సంభవించకుండా ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలి



అమరావతి

ఏపీలో తీవ్ర వాయుగుండం కారణంగా భారీ వర్షాల నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. వరద ప్రభావిత జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో ఆయన అత్యవసర టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి సహాయక చర్యలు, ముందస్తు ప్రాణ నష్ట నివారణ చర్యలపై స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. వాతావరణం పూర్తిగా అనుకూలించి వర్షాలు తగ్గుముఖం పట్టే వరకు ఏ ఒక్క అధికారి కూడా అశ్రద్ధ వహించకూడదని సూచించారు. జలాశయాలు, నదుల్లో పెరుగుతున్న నీటిమట్టాలను, ఇన్-ఫ్లోలను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ లోతట్టు ప్రాంత ప్రజలను ముందుగానే పునరావాస కేంద్రాలకు తరలించాలని స్పష్టం చేశారు. ఎక్కడా ప్రాణ, ఆస్తి నష్టం సంభవించకుండా ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాల్సిన బాధ్యత అధికారులదేనని తేల్చి చెప్పారు. వరద ముంపునకు గురైన బాధితులకు నాణ్యమైన ఆహారం, మంచినీరు, అత్యవసర వైద్య సదుపాయాలు మరియు మందులు నిరంతరం అందుబాటులో ఉంచాలన్నారు. ఈదురు గాలుల వల్ల చెట్లు, - మిగతా3లో



విద్యుత్ లైన్లు తగిలి ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు అన్ని విధాలా సాయం అందిస్తాం

- విద్యుత్ ప్రమాదాలు, భారీ వర్షాలపై గొట్టిపాటి సమీక్షా సమావేశం
- విద్యుదాఘాతంతో నలుగురు ప్రాణాలు కోల్పోవడంపై దిగ్భ్రాంతి
- విద్యుత్ వైర్లు తెగిపడితే వెంటనే ఫిర్యాదు చేయాలా వ్యవస్థను పటిష్ఠం చేయాలని ఆదేశం

అమరావతి


ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల సంభవించిన విద్యుత్ ప్రమాదాలు, ఉత్తరాంధ్రలో వాయుగుండం ప్రభావంతో తలెత్తిన పరిస్థితులపై రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. బాపట్ల మండలంలో తెగిపడిన ఎల్‌టీ విద్యుత్ లైన్ తాకి తల్లి, కుమారుడు మృతి చెందిన ఘటనతో పాటు, - మిగతా3లో

నష్టపోయిన వారికి తక్షణం పరిహారం అందించేలా చర్యలు

- కాకినాడ జిల్లాలో కుండపోత వర్షాలు.. అధికారులకు పవన్ కల్యాణ్ కీలక ఆదేశాలు
- కాకినాడ జిల్లాలో భారీ వర్షాలపై కలెక్టర్‌తో ఫోన్‌లో సమీక్షించిన పవన్ కల్యాణ్
- వర్షాలు తగ్గే వరకు యంత్రాంగం అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆదేశం
- జిల్లాలో 1,885 హెక్టార్లలో పంట నష్టం జరిగినట్లు ప్రాథమిక అంచనా
- పిఠాపురం సుద్దగడ్డ వాగు, ఉప్పాడ తీర ప్రాంత పరిస్థితిపై ప్రత్యేకంగా ఆరా



బీజేపీలో భారీ సంస్థాగత మార్పులు



- తెలుగు రాష్ట్రాల బీజేపీ ప్రధాన కార్యదర్శిగా మధుకర్.. తెలంగాణ సంయుక్త ప్రధాన కార్యదర్శిగా దశరథ్
- ఏపీ, తెలంగాణ సంస్థాగత ప్రధాన కార్యదర్శిగా మధుకర్ నియామకం
- తెలంగాణ సంయుక్త ప్రధాన కార్యదర్శిగా దశరథ్ బాధ్యతలు
- ఆంధ్రప్రదేశ్‌తో సహా 5 రాష్ట్రాలకు జాతీయ సంయుక్త ప్రధాన కార్యదర్శిగా శివప్రకాశ్
- దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాలకు కొత్త సంస్థాగత ప్రధాన కార్యదర్శుల నియామకం

లెక్క తేల్చాల్సిందే



- అసైన్డ్.. ప్రభుత్వ భూములపై ఫోకస్
- భూములపై రేవంత్ సర్కార్ బిగ్ యాక్షన్
- కేసీఆర్ కుటుంబం, ఆయన అనుచరులకు సంబంధించిన భూముల వ్యవహారాలను తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ పరిశీలించనుంది
- మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు కుటుంబ సభ్యుల భూములు, మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి, గంగుల కమలాకర్ భూముల వ్యవహారాలను కూడా విచారణ పరిధిలోకి తీసుకుంది
- ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి భూముల కొనుగోళ్లకు సంబంధించిన అంశాలను కూడా పరిశీలించనుంది.

హైదరాబాద్:

తెలంగాణలో భూముల వ్యవహారాలపై రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వివిధ జిల్లాల్లో భూములకు సంబంధించిన అక్రమాలు, నిబంధనల ఉల్లంఘనలు, ప్రభుత్వ భూముల వ్యవహారాలపై సమగ్ర విచారణకు కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌తో పాటు బీఆర్ఎస్ మాజీ మంత్రులకు చెందిన భూముల వ్యవహారాలపైనా పరిశీలన చేపట్టనున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. కేసీఆర్ కుటుంబం, ఆయన అనుచరులకు సంబంధించిన భూముల వ్యవహారాలను తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ పరిశీలించనుంది. మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు కుటుంబ సభ్యుల భూములు, మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి, గంగుల కమలాకర్ భూముల వ్యవహారాలను కూడా విచారణ పరిధిలోకి తీసుకుంది. ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి - మిగతా3లో



యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌లో బొగ్గు కొరతకు కాంగ్రెస్ ప్రభుత్వమే కారణం

- ఈరోజు యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ ను పరిశీలించిన జగదీశ్ రెడ్డి
- విద్యుత్ రంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని విమర్శ
- 40 లక్షల టన్నుల బొగ్గును పక్కదారి పట్టిస్తున్నారని మండిపాటు

దానం నాగేందర్‌పై సుప్రీం తీర్పు రాజ్యాంగ విజయం

- హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు సమర్థించడం రాజ్యాంగ విజయం
- భాజపా శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి
- భాజపా చేసిన న్యాయపోరాటం వల్లే ఈ విజయం దక్కింది



హైదరాబాద్

దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు సమర్థించడం రాజ్యాంగ విజయమని భాజపా శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. భాజపా చేసిన న్యాయపోరాటం వల్లే ఈ విజయం దక్కిందని చెప్పారు. ఇదే స్ఫూర్తితో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న రాజ్యాంగ వ్యతిరేక చర్యలపై కోర్టులు, క్షేత్రస్థాయిలో పోరాటాలు కొనసాగిస్తామన్నారు. ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని అమలు చేయాల్సిన సీఎం రేవంత్ రెడ్డి.. స్వయంగా ఫిరాయింపులను ప్రోత్సహించడం కంచే చేను మేసిన వైనాన్ని తలపించిందని విమర్శించారు. ఇకనైనా పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలతో రాజీనామాలు చేయించి ఉపఎన్నికకు వెళ్లాలన్నారు.



ఎన్నికలకు సిద్ధం అవుతా

- సుప్రీం తీర్పుపై దానం నాగేందర్
- సుప్రీం తీర్పును గౌరవిస్తున్నానన్న దానం
- న్యాయపోరాటం చట్టపరంగానే చేశానని వెల్లడి
- ఖైరతాబాద్ ఉప ఎన్నికకు సిద్ధమని ప్రకటన
- ప్రజల ఆశీర్వాదం కోరతానన్న దానం
- ఖైరతాబాద్ ఉప ఎన్నికకు మార్గం సుగమం

సీమ వార్త
సాయంకాలం
గురువారం 24 సెప్టెంబర్ 2026
అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

“ గొడ్డలి” పార్టీ..... తన సంస్కృతిని నిజం చేసింది..!!

.....రాష్ట్రంలో
ఉపాధ్యాయుల జోలికొస్తే
మా కార్యకర్తల తరిమి
తరిమి కొడతారు

....వైసిపికి రాష్ట్ర
తెలుగుదేశం పార్టీ
కార్యనిర్వాహక
కార్యదర్శి....సామకోటి
ఆదినారాయణ హెచ్చరిక...



ఫుడ్ ప్రియులకై ఫుడ్ కోర్ట్..!!



....పుట్టపర్తి ఆర్టీసీ డిపో వద్ద ‘సాయి గోకులం పార్క్, ఫుడ్ కోర్ట్’ ఘన ప్రారంభం.

.....ఆర్టీసీ డిపో వద్ద అధునాతన పార్క్, ఫుడ్ కోర్ట్.

..... లాంఛనంగా ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి.

.....పట్టణ వాసులు, సందర్శకులకు ఇక ఆహ్లాదంతో పాటు నోరూరించే రుచులు అందుబాటులో







పుట్టపర్తి,సెప్టెంబర్,24: సీమ వార్త సాయంత్రం.

పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని ఆర్టీసీ డిపో సమీపంలో నూతనంగా నిర్మించిన ‘సాయి గోకులం పార్క్’ మరియు ‘ఫుడ్ కోర్ట్’ గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్, పుట్టపర్తి శాసనసభ్యురాలు పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై వీటిని లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పుట్టపర్తి పట్టణ ప్రజలతో పాటు ఇక్కడికి వచ్చే యాత్రికులకు ఆహ్లాదకరమైన, ప్రశాంతమైన వాతావరణాన్ని అందించేందుకు ఈ పార్క్‌ను తీర్చిదిద్దినట్లు తెలిపారు. కుటుంబ సమేతంగా వచ్చి సమయం గడిపేలా పార్క్‌లో ప్రత్యేక సౌకర్యాలు కల్పించారని, అలాగే సందర్శకులకు నాణ్యమైన ఆహారం అందుబాటులో ఉండేలా ఫుడ్ కోర్ట్‌ను కూడా అందుబాటులోకి తెచ్చినట్లు పేర్కొన్నారు.పట్టణ సుందరీకరణ లో భాగంగా ఆర్టీసీ డిపో వద్ద ఈ ప్రాజెక్ట్‌ను అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని అన్నారు. పట్టణవాసులు, పర్యాటకులు ఈ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పుట్టపర్తి ఆర్డీఓ,మున్సిపల్ ప్రత్యేక అధికారి సువర్ణ,పుట్టపర్తి మున్సిపల్ కమీషనర్ జి. శ్రీనివాసులు,స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు, పుట్టపర్తి పట్టణ ప్రముఖులు మరియు పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

ఏకలవ్య ని జ్ఞాపకాలు భవిష్యత్తుకు చిహ్నాలు..!!

.... గిరిజన హక్కుల పరిరక్షణ కోసం కృషి చేద్దాం.

.... ఏకలవ్య జయంతిని ప్రభుత్వం అధికారికంగా చేయాలి... దేవరకొండ ఉమా శంకర్ డిమాండ్.

..... పుట్టపర్తిలో జిల్లాస్థాయి ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సమావేశం.

.... కలెక్టర్ శ్యామ్ కుమార్ ఆధ్వర్యంలో రివ్యూ మీటింగ్.

.... పాల్గొన్న జిల్లా కమిటీ మెంబర్ దేవరకొండ ఉమాశంకర్.



పుట్టపర్తి సెప్టెంబర్ 24 సీమ వార్త సాయంత్రం.

డిస్టిక్ లెవెల్ మానిటరింగ్ కమిటీ మెంబర్స్ మీటింగ్ శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ సమక్షంలో విజిలెన్స్ మాంటి కమిటీ రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేయడం అయినది ఈ రివ్యూ మీటింగ్ లో ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ దేవరకొండ ఉమాశంకర్ మాట్లాడుతూ శ్రీ సత్యసాయి జిల్లాలోని గిరిజనుల సమస్యలను పరిష్కరించడంతో పాటు, ఏకలవ్య భవన్ మరియు ఏకలవ్య విగ్రహం ఏర్పాటు చేసి, ఏకలవ్య జయంతిని అధికారికంగా ప్రకటించవలసిందిగా కోరుతూ, శ్రీ సత్యసాయి జిల్లాలోని గిరిజనులు అనేక సంవత్సరాలుగా సామాజికంగా, ఆర్థికంగా మరియు విద్యాపరంగా పలు సమస్యలను ఎదుర్కొంటున్నారు. గిరిజనుల అభివృద్ధి, సంక్షేమం మరియు హక్కుల పరిరక్షణ కోసం. గిరిజనుల భూములకు సంబంధించిన సమస్యలను పరిష్కరించి, అర్హులైన వారికి - మిగతా3లో

ఆర్డీవో కోర్టు పరిధిలోని... భూమిలో అక్రమ నిర్మాణాలు..??

....901 సర్వే నంబర్‌లో 1.79 ఎకరాలపై వివాదం

...పత్రాలు ఉన్నా రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపణ

....కోర్టు పరిధిలో ఉన్న భూమిలో నిర్మాణాలను ఎలా అనుమతించారు?

....నిర్మాణదారులతో పాటు బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్



గాండ్లపెంట సెప్టెంబర్ 24 సీమ వార్త సాయంత్రం.

గాండ్లపెంట మండల పరిధిలోని రెవెన్యూ గ్రామంలో 901 సర్వే నంబర్‌లో ఉన్న భూమికి సంబంధించి వివాదం తీవ్ర చర్చకు దారితీస్తోంది. మొత్తం 6 ఎకరాల 21 సెంట్ల భూమి జక్కుల పకీరప్ప, దండు పాలకొండయ్య కుటుంబ సభ్యులకు మాత్రమే చెందుతుందని భూమి హక్కుదారుగా పేర్కొంటున్న నరసింహ గౌడ్ తెలిపారు.తమ కుటుంబానికి పూర్వీకుల నుంచి భూమిపై హక్కులు ఉన్నాయని, ఇందుకు సంబంధించిన పాత రికార్డులు, డాక్యుమెంట్లు తమ వద్ద ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా 901 సర్వే నంబర్‌లో తమకు రావాల్సిన 1.79 ఎకరాల భూమికి సంబంధించి హక్కులు కొనసాగుతున్నాయని తెలిపారు.భూమికి సంబంధించిన పాత లావాదేవీలపై కూడా అనేక సందేహాలు ఉన్నాయని నరసింహ గౌడ్ పేర్కొన్నారు. మొత్తం 6 ఎకరాల 21 సెంట్ల భూమి తమ పూర్వీకుల కుటుంబానికి చెందుతుండగా, 1982లో ఎలాంటి లింక్ డాక్యుమెంట్ లేకుండా సభహాన్ అనే వ్యక్తి పాముల నారాయణకు భూమిని విక్రయించినట్లు తెలిపారు. అనంతరం 1999లో గాండ్లపెంట - మిగతా3లో

రైతులకు ప్రత్యామ్నాయ సాగు విత్తనాలను ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేయాలి

రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ వినతి




ఓబులదేవరచెరువు (సెప్టెంబర్24)సీమవార్త సాయంత్రం: ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో వర్షాభావంతో వేరుసెనగ సాగు దెబ్బతినడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని దీంతో ప్రభుత్వం వారిని ఆదుకునేందుకు ప్రత్యామ్నాయ పంట సాగు విత్తనాలను ఉచితంగా పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ శ్రీ సత్యసాయి జిల్లా డివిజన్ కార్యదర్శి మున్నా,కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ సురేష్,గంగరాజు తదితరులు రెవెన్యూ అధికారులకు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... వర్షాలు సకాలంలో పడకపోవడంతో వేరుశనగ రైతులకు పంటల సాగు కోసం పెట్టిన పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదన్నారు.ప్రభుత్వం రైతులను ఆదుకునేందుకు ప్రత్యామ్నాయ పంటల విత్తనాలైన ఉలవలు, కందులు,పెసలు వంటివి ఉచితంగా పంపిణీ చేయాలని కోరారు.ప్రతి ఏడు సెప్టెంబర్ మొదటి వారంలోనే ప్రత్యామ్నాయ సాగు విత్తనాలు పంపిణీ చేయాల్సి ఉంటుందని దీనిపై రైతులకు ముందస్తు సమాచారం అందించాలని అన్నారు ఇప్పటికే ఆలస్యం రావడంతో ఇప్పటికైనా వ్యవసాయ శాఖ అధికారులు ప్రభుత్వం రైతుల కష్టాలు గుర్తించి వెంటనే ప్రత్యామ్నాయ సాగు విత్తనాలు పంపిణీ చేయాలన్నారు. కార్యక్రమంలో పలువురు రైతులు, ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవాలని రైతు సంఘం వినతి



సోమందేపల్లి సెప్టెంబర్ 24 సీమ వార్త సాయంకాలం శ్రీ సత్య సాయి జిల్లాలో ఎల్ నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడి జిల్లా వ్యాప్తంగా కరువు పరిస్థితులు నెలకొన్నాయని అకాల వర్షాల నష్టాన్ని తట్టుకోలేని రైతులను ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి హరి తహసిల్దార్ మారుతి ప్రసాద్ కు వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం ఎల్ నినో ప్రభావం తీవ్రంగా ఉంటుందని శాస్త్రవేత్తలు నెలలో ముందస్తుగా హెచ్చరించారని రాష్ట్రంలో అత్యంత లోటు వర్షపాతం 65 శాతం జిల్లాలో నమోదయిందని ప్రభుత్వ గణాంకాలు చెబుతున్నాయని 12.60 లక్షల ఎకరాలలో సాగు విస్తీర్ణం ఉండగా కేవలం 2 లక్షల 74 వేల ఎకరాలను మాత్రమే సాగు అయిందని తెలిపారు. తాగు అయిన పంట చేతికి వచ్చే పరిస్థితి లేదని మరోవైపు ఈ మధ్యకాలంలో వచ్చిన తుఫాను వలన బోర్ల కింద వేసిన పంటలు తడిసి రైతులకు నష్టం వచ్చి నష్టాన్ని తట్టుకోలేక రైతులు అల్లాడిపోతున్నారు. ప్రభుత్వం ముద్దు నిద్ర లేచి రైతులను ఆదుకోవాలన్నారు.జిల్లాలో 826 గ్రామాలలో త్రాగు నీటి సమస్య వలన పశువులు గొర్రెలు మేకలకు మేత నీల సమస్య తీవ్రంగా ఉందని అన్నారు. ఇటువంటి దయనీయ పరిస్థితులలో జిల్లా రైతాంగాన్ని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందన్నారు. జిల్లాలోని 32 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి యుద్ధ ప్రతిపాదకన సహాయక చర్యలు చేపట్టాలని ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు పరిహారం ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం జాతీయ విపత్తుగా ప్రకటించి జిల్లాకు పదివేల కోట్లు ప్యాకేజీ ప్రకటించాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి హరి, సిపిఎం శాఖ కార్యదర్శి మాబు, మండల కమిటీ సభ్యులు కొండ వెంకటేష్, రామకృష్ణ, జింక నాగరాజు, రైతు సంఘ నాయకులు భాస్కర్, నందగోపాల్ రెడ్డి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఉచితంగా నీటి ప్యాకెట్లు పంపిణీ



మడకశిర సెప్టెంబర్ 24 సీమ వార్త సాయంకాలం శివశక్తి పుత్ర వినాయక సంఘానికి నిమజ్జనం సందర్భంగా అన్నదానం కొరకు గురువారం వాటర్ ప్యాకెట్స్ నగదు అందించిన పంచాయతీరాజ్ రాష్ట్ర కార్యదర్శి నాగభూషణ్ రెడ్డి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి రామిరెడ్డి,టౌన్ కన్వీనర్ ఓం కుమార్, టౌన్ సీనియర్ నాయకులు సురంగాల నాగరాజ్ శివశక్తి పుత్ర వినాయక సంఘం
కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

జైగురుదేవ స్కూల్ కరెస్పాండంట్ పరందామరెడ్డి కి జన్మదినశుభాకాంక్షలు తెలిపిన అధ్యాపకులు మరియు విద్యార్థులు.



పావగడ సెప్టెంబర్ 24 సీమవార్త సాయంత్రం. పావగడ : పట్టణం లోని జైగురుదేవ స్కూల్ కరెస్పాండంట్ పరందామరెడ్డి పుట్టిన రోజును పురస్కరించుకొని గురువారం జైగురుదేవ స్కూల్లోఉపాధయులు మరియు విద్యార్థులు శుభాకాంక్షలు తెలియ చేశారు. ఈ వేళ ఉపాధయులు, విద్యార్థులు హాజరైనారు.

ఎంపీపీ, ఎంపీటీసీలకు ఘన సత్కారం



టి.సుండుపల్లి సెప్టెంబర్ 24 సీమ వార్త మండల అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి సేవలందించిన ఎంపీపీ రాజమ్మ, ఎంపీటీసీలకు టీడీపీ నాయకులు చప్పిడి మహేష్ నాయుడు, టీడీపీ మండల అధ్యక్షులు చప్పిడి రమేష్ నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు పలికారు.ఎండీవో కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో వారిని శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మహేష్ నాయుడు, రమేష్ నాయుడు మాట్లాడుతూ ఎంపీపీగా, ఎంపీటీసీలుగా సేవలందించిన వారందరూ ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


సిద్ధి వినాయక సేవా సమితి వినాయకునికి ప్రత్యేక పూజలు



మడకశిర సెప్టెంబర్ 24 సీమ వార్త సాయంకాలం పట్టణంలో ఎస్సీ కాలనీ లోని ఎన్టీఆర్ సర్కిల్ లో వెలసిన సిద్ధి వినాయక సేవా సంఘం ఆహ్వానం మేరకు నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ వై.సీ. గోవర్ధన్ రెడ్డి , ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని స్వామివారిని ప్రార్థించారు. అనంతరం భక్తులతో కలిసి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి రామిరెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్ వింగ్ కార్యదర్శి నాగభూషణ్ రెడ్డి,మండల కన్వీనర్ శ్రీరాములు, పట్టణ కన్వీనర్ ఓం కుమార్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు నరసింహమూర్తి, జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి నరసింహ, ఏడవ వార్డ్ ఇన్‌చార్జ్ చంద్ర శేఖర్ స్వామి,పట్టణ ఉపాధ్యక్షులు గోపి, పట్టణ మున్సిపల్ వింగ్ అధ్యక్షుడు హరీష్, పంచాయతీ అధ్యక్షులు మంజునాథ, పంచాయతీ రైతు విభాగం అధ్యక్షులు లక్ష్మీనారాయణ గౌడ, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు, నాయకులు, సిద్ధి వినాయక సేవా సమితి కమిటీ సబ్యులు పాల్గొన్నారు.

రైతు సేవ కేంద్రాలలో....ఉలవ విత్తనాల కై రిజిస్ట్రేషన్

.... మండల వ్యవసాయ శాఖ అధికారి వెంకటరమణాచారి వెల్లడి.



ఆమడగూరు సెప్టెంబర్ 24 సీమ వార్త సాయంత్రం. నేటి శుక్రవారం నుంచి అమడుకూరు మండలంలోని ఆమడగూరు మండలంలోని అన్ని రైతు సేవ కేంద్రాలలో ఉలవ విత్తనాలపై రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి వెంకటరమణాచారి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10 కేజీల బస్తా పూర్తి ధర 740 రూపాయలు 80% రాయితీ 592 రూపాయలు కాగా రైతు వాటా 20 శాతం అనగా 148 రూపాయలు చెల్లించి 10 కేజీల బస్తాను తీసుకోవచ్చు. ఉలవలు పంట పప్పు ధాన్యాల కి సంబంధించింది కాబట్టి దీన్ని వేయడం ద్వారా నేలలో నత్రజని శాతం అనేటువంటిది పెరుగుతుంది అదేవిధంగా నేలల్లో ఉండే వివిధ రకాల పోషకాలు కూడా మొక్కకు లభ్యమయ్యే అవకాశం పెరిగి నేల సారం కూడా పెరుగుతుంది . ఈ ఉలవలను తీసుకొని పంట వేసి ఈ పంట నమోదు చేసుకోవాల్సిందిగా కోరడమైనది.రైతులు పంటలు వేసి నేలను సారవంతం చేసుకోవాల్సిందిగా, ఈ అవకాశం ను ఉపయో గించుకోవలసినదిగ ఆయన కోరారు.

" గొడ్డలి" పార్టీ.....తన సంస్కృతిని నిజం చేసింది..!!

పుట్టపర్తి సెప్టెంబర్ 24 సీమ వార్త సాయంత్రం.

విజయవాడ శాప్ కార్యాలయం వద్ద ఉపాధ్యాయులపై వైసిపి గుండాల భౌతిక దాడి అత్యంత దుర్మార్గం అని పేర్కొన్నారు. శాంతియుతంగా ఉండే ఉపాధ్యాయులపై దాడులు చేసి వైసిపి తన "గొడ్డలి పార్టీ" సంస్కృతిని మళ్లీ నిరూపించుకుందన్నారు. ఐదేళ్ల పాలనలో నిరుద్యోగులను ముంచి.. ఇప్పుడు ఉద్యోగాలు సాధించిన యువతపై దాడులు చేస్తారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉదయం లేచినప్పటి నుంచి యువ నాయకుడు యువగలం రథసారథి నారా లోకేష్ పై, మెగా డీఎస్సీపై అనవసర రాద్ధాంతం చేస్తున్నారన్నారు.డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు సాధించిన ప్రతి ఒక్కరికీ కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.మంత్రి నారా లోకేష్ డీఎస్సీ నియామకాలను అత్యంత వేగంగా, పారదర్శకంగా నిర్వహించారన్నారు.అభ్యంతరాలు ఉంటే చట్టబద్ధమైన మార్గాల్లో ఫిర్యాదు చేయాలి కానీ.. రోడ్లపై పడి దాడులు చేస్తారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అశాంతిని, రౌడీయిజాన్ని ప్రభుత్వం ఎంతమాత్రం సహించదు.. సామకోటి ఆదినారాయణ. ఇప్పటికైనా దాడుల సంస్కృతిని మానుకోకపోతే తగిన బుద్ధి చెబుతాం అంటూ టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి, పులివెందుల అబ్జర్వర్ సామకోటి ఆదినారాయణ హెచ్చరించారు.

ఆర్డీవో కోర్టు పరిధిలోని... భూమిలో అక్రమ నిర్మాణాలు..??

-మొదటిపేజీ తరువాయి



మాజీ సర్పంచ్ ఈ భూమిని కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు. అయితే ఈ లావాదేవీలు ఏ విధంగా జరిగాయి? విక్రయాలకు సంబంధించిన పత్రాలు ఏమిటి? అప్పటి రికార్డుల్లో భూమి హక్కులు ఎలా నమోదయ్యాయి? అనే అంశాలు అధికారికంగా డాక్యుమెంట్లను పరిశీలించిన తర్వాతే స్పష్టమవుతాయని ఆయన తెలిపారు.పాత రికార్డులు.. డాక్యుమెంట్లపై విచారణ అవసరం.తమ కుటుంబానికి 1935 సంవత్సరం నుంచి భూమిపై హక్కులు ఉన్నాయని, ఇందుకు సంబంధించిన పాత రికార్డులు, డాక్యుమెంట్లు తమ వద్ద ఉన్నాయని నరసింహ గౌడ్ తెలిపారు. డాక్యుమెంట్ నంబర్ 1304కు సంబంధించిన పత్రాల ఆధారంగా పూర్వీకుల నుంచి భూమి హక్కులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.తమకు రావాల్సిన భూమిలో గతంలో కొంత భూమి విక్రయమైనప్పటికీ, మిగిలిన భూమిపై తమ హక్కులు కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు. అయితే ఈ అంశంపై పాత రిజిస్ట్రేషన్ పత్రాలు, లింక్ డాక్యుమెంట్లు, రెవెన్యూ రికార్డులు, పట్టాదారు పాస్‌బుక్లు తదితరాలను అధికారులు సమగ్రంగా పరిశీలిస్తేనే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని పేర్కొన్నారు.

కోర్టు పరిధిలో ఉండగానే నిర్మాణాలు ఎలా?

భూమికి సంబంధించిన వివాదం ఆర్డీవో కోర్టు పరిధిలో ఉన్నప్పటికీ, సంబంధిత వ్యక్తులు అక్కడ నిర్మాణాలు చేపడుతున్నారని నరసింహ గౌడ్ ఆరోపించారు. ఈ విషయాన్ని పలుమార్లు రెవెన్యూ సిబ్బంది దృష్టికి తీసుకెళ్లినా నిర్మాణాలను అడ్డుకునేందుకు తగిన చర్యలు తీసుకోలేదని ఆయన వాపోయారు. అంతేకాకుండా, గాండ్లపెంట గ్రామపంచాయతీకి చెందిన కొందరు సిబ్బంది అక్రమ నిర్మాణాలకు సహకరిస్తున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. అయితే ఈ ఆరోపణలపై సంబంధిత రెవెన్యూ, పంచాయతీ అధికారులు వివరణ ఇవ్వాల్సి ఉంది.అధికారుల పాత్రపై విచారణకు డిమాండ్ ఆర్డీవో కోర్టు పరిధిలో ఉన్న భూమిలో నిర్మాణాలు జరుగుతున్నట్లయితే వాటికి ఎవరి అనుమతులు ఉన్నాయి? నిర్మాణాలకు సంబంధించిన పంచాయతీ అనుమతులు ఉన్నాయా? భూమి యాజమాన్యానికి సంబంధించిన పత్రాలను అధికారులు పరిశీలించారా? అనే అంశాలపై సమగ్ర విచారణ జరపాలని నరసింహ గౌడ్ డిమాండ్ చేశారు.అదేవిధంగా 1982, 1999 సంవత్సరాల్లో జరిగినట్లు పేర్కొంటున్న భూమి లావాదేవీలకు సంబంధించిన లింక్ డాక్యుమెంట్లు, రిజిస్ట్రేషన్ పత్రాలు, రెవెన్యూ రికార్డులు పరిశీలించి భూమి హక్కులపై స్పష్టత ఇవ్వాలని కోరారు.

కలెక్టర్ జోక్యం చేసుకోవాలి

ఈ వ్యవహారంపై శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా దృష్టి సారించి, రెవెన్యూ, పంచాయతీ అధికారులతో సమగ్ర విచారణ చేయించాలని నరసింహ గౌడ్ విజ్ఞప్తి చేశారు.901 సర్వే నంబర్‌తో పాటు మొత్తం 6 ఎకరాల 21 సెంట్ల భూమికి సంబంధించిన పాత రికార్డులు, లింక్ డాక్యుమెంట్లు, రిజిస్ట్రేషన్ పత్రాలు, కోర్టు వ్యవహారాలు, రెవెన్యూ రికార్డులను పరిశీలించి వాస్తవ హక్కుదారులను నిర్ధారించాలని కోరారు.

వివాదం కోర్టు పరిధిలో ఉన్నందున తుది నిర్ణయం వెలువడే వరకు వివాదాస్పద భూమిలో నిర్మాణాలు జరగకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.భూమి హక్కుదారుడి ఆరోపణలు, సమర్పిస్తున్న పత్రాల వాస్తవికత, 1982 మరియు 1999లో జరిగినట్లు పేర్కొంటున్న లావాదేవీలు, కోర్టు కేసు ప్రస్తుత స్థితి, నిర్మాణాలకు సంబంధించిన అనుమతులు, సంబంధిత అధికారుల పాత్రపై అధికారిక విచారణ అనంతరం పూర్తి వాస్తవాలు వెలుగులోకి రావాల్సి ఉంది.

ఏకలవ్య ని జ్ఞాపకాలు భవిష్యత్తుకు చిహ్నాలు..!!

-మొదటిపేజీ తరువాయి

చట్టబద్ధమైన హక్కు పత్రాలు అందించాలి. గిరిజనుల భూములు అన్యాక్రాంతం కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య, స్కాలర్‌షిప్‌లు, వసతి మరియు ఇతర విద్యా సదుపాయాలు కల్పించాలి. గిరిజన గురుకుల పాఠశాలలు, వసతి గృహాల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలి.

ప్రభుత్వ ఉద్యోగాల్లో ఎస్టి రిజర్వేషన్ మరియు రోస్టర్ విధానం నిబంధనల ప్రకారం పారదర్శకంగా అమలు చేయాలి.. గిరిజన యువతకు ఉద్యోగ, ఉపాధి మరియు నైపుణ్యాభివృద్ధి అవకాశాలు కల్పించాలి. గిరిజన గ్రామాల్లో తాగునీరు, రహదారులు, విద్యుత్, వైద్యం మరియు ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలి. అర్హులైన గిరిజన కుటుంబాలకు ప్రభుత్వ గృహాలు మరియు ఇతర సంక్షేమ పథకాలు అందేలా చూడాలి.. అర్హులైన గిరిజనులకు ఎస్టి కుల ధ్రువీకరణ పత్రాలు సులభంగా అందేలా చర్యలు తీసుకోవాలి.

. గిరిజనులపై జరిగే వివక్ష, అన్యాయం మరియు హక్కుల ఉల్లంఘనలపై తక్షణ చర్యలు తీసుకోవాలి.. శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రంలోని జిల్లా హెడ్‌క్వార్టర్‌లో గిరిజనుల కోసం ప్రత్యేకంగా "ఏకలవ్య భవన్" ఏర్పాటు చేయాలి. ఈ భవన్‌లో గిరిజన సంఘాలు, విద్యార్థులు మరియు గిరిజన ప్రజల సమావేశాలు, సాంస్కృతిక కార్యక్రమాలు మరియు సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించుకునే అవకాశం కల్పించాలి. శ్రీ సత్యసాయి జిల్లా హెడ్‌క్వార్టర్‌లో మహావీరుడు ఏకలవ్యుని విగ్రహాన్ని అధికారికంగా ఏర్పాటు చేయాలి

ఏకలవ్య జయంతిని అధికారికంగా ప్రకటించి, ప్రతి సంవత్సరం ప్రభుత్వ ఆధ్వర్యంలో అధికారికంగా నిర్వహించాలని

జిల్లాలో గిరిజనులు మరియు దళితులపై జరిగే దాడులు, వివక్ష, అన్యాయం మరియు హక్కుల ఉల్లంఘనలకు సంబంధించి ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసులను నిష్పక్షపాతంగా నమోదు చేసి, చట్టపరమైన చర్యలు చేపట్టి బాధిత గిరిజనులు మరియు దళితులకు న్యాయం చేయాలి. అలాగే ఎస్సీ/ఎస్టీలకు రక్షణ కల్పించే చట్టాలు, వారి హక్కులు మరియు అందుబాటులో ఉన్న న్యాయపరమైన సహాయంపై జిల్లా, మండల మరియు గ్రామ స్థాయిలో చట్టపరమైన అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలి

అంశాలను సానుకూలంగా పరిశీలించి, గిరిజనుల సంక్షేమం మరియు అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టడంతో పాటు ఏకలవ్య భవన్ ఏర్పాటు, ఏకలవ్య విగ్రహం ఏర్పాటు మరియు ఏకలవ్య జయంతిని అధికారికంగా ప్రకటించే అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కలెక్టర్ గారిని కోరారు అంతేకాకుండా సమస్యల పైన ఆలోచించిన కలెక్టర్ గారు ఎస్టీ ఎస్సీలకు ప్రత్యేక స్పెషల్ గ్రీవెన్స్ ఏర్పాటు చేస్తారని హామీ ఇవ్వడం జరిగింది స్పెషల్ గ్రీవెన్స్ ఏర్పాటు చేస్తున్నందుకు కలెక్టర్ గారికి ఎస్ టి ఎస్ సి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ ఉమా శంకర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉచిత ఆరోగ్య తపాసణ శిబిరం ఎంతో ఉపయోగకరం.



మడకశిర సెప్టెంబర్ 24 బీమావాస్య సాయంకాలం కర్ణాటక రాష్ట్రం తుమకూరు జిల్లా మధుగిరి తాలూకా లో శ్రీ రాఘవేంద్ర ఐ కేర్ సెంటర్ శ్రీ రాఘవేంద్ర ఆయుర్వేదిక్ ఆసుపత్రి శ్రీ రాఘవేంద్ర డెంటల్ హాస్పిటల్ ఎమ్ డి, డాక్టర్ జయరామ్, డాక్టర్ ఉల్లాస్, డాక్టర్ గిరిజ ల ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోనీ శిరిడి సాయిబాబా దేవాలయం ఆవరణంలో ఉచిత ఆరోగ్య తపాసణ శిబిరం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర టిడిపి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, రాష్ట్ర వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, పట్టణ అధ్యక్షుడు నాగరాజు,ప్రధాన కార్యదర్శి తిమ్మరాజు, డాక్టర్ కృష్ణమూర్తి, మాజీ మున్సిపల్ చైర్మన్ సుబ్బరాయుడు, షిరిడి సాయిబాబా ఆలయ కమిటీ సభ్యుడు గోపి. తదితరులు పాల్గొన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ:– మధుగిరి తాలూకా రాఘవేంద్ర డెంటల్ హాస్పిటల్ ఎమ్ డి, డాక్టర్ జయరామ్, డాక్టర్ ఉల్లాస్, డాక్టర్ గిరిజ లు మడకశిర నియోజకవర్గ ప్రజలకు ఆయుర్వేదిక్ వైద్యం అందించడం మంచి కార్యక్రమం అన్నారు. డాక్టర్ జయరాం భవిష్యత్తులో కూడా ఆయుర్వేదిక్ కాలేజ్ కూడా ఏర్పాటు చేయబోతున్నారని అన్నారు. ప్రతి ఒక్క రోగికి ఉచితంగా వీరు వైద్యం అందిస్తారని తెలిపారు. ప్రతి నెలలో పట్టణంలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తారని నియోజకవర్గ ప్రజలు ఉచిత ఆయుర్వేదిక్ చికిత్సను దీర్ఘకాలిక రోగాలు ఉన్నవారు ప్రతి ఒక్కరూ ఆయుర్వేదిక్ చికిత్సలు పొందాలని తెలిపారు. శ్రీ రాఘవేంద్ర హాస్పిటల్ ఆయుర్వేదిక్ డాక్టర్ జై రామ్ కులాలకు మతాలకు పార్టీలకు అతీతంగా రోగులకు ఉచిత చికిత్స అందిస్తారని తెలిపారు. ఇక్కడికి వచ్చినటువంటి ప్రజలు నీ ప్రతి గ్రామంలోనూ శ్రీ రాఘవేంద్ర ఆయుర్వేదిక్ ఆస్పత్రి వారు ఉచితంగా రోగులకు చికిత్స అందిస్తారని ప్రజలకు తెలపాలని కోరారు. ఆయుర్వేదిక్ డాక్టర్లతో రోగులు దీర్ఘకాలిక ఉన్న సమస్యలను వారికి మొహమాటం పడకుండా చెప్పాలన్నారు. మీకు ఉచితంగానే డాక్టర్లు చికిత్సలు అందిస్తారని పేర్కొన్నారు. ఇంతటి మంచి కార్యక్రమాన్ని చేపట్టిన డాక్టర్ జయరాంకు మా నియోజకవర్గ ప్రజల తరఫున మా తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు .

ప్రతి ఇంటి తలుపు తట్టిన ఆరోగ్య సిబ్బంది



బొమ్మనహాళ్, సెప్టెంబర్ 24 (సీమవార్త) సాయంత్రం: బొమ్మనహాళ్ మండలంలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఆధ్వర్యంలో జాతీయ కుష్ఠు వ్యాధి నిర్వహణ కార్యక్రమం చివరి రోజున ఇంటింటి సర్వే నిర్వహించారు. గ్రామంలో ఇంకా సర్వే మిగిలిన ప్రతి ఇంటికి వెళ్లి కుష్ఠు వ్యాధి లక్షణాలు ఉన్నాయా అని పరిశీలించారు. లక్షణాలు గుర్తించిన వారికి వైద్యాధికారి ద్వారా పరీక్షలు నిర్వహించి, వ్యాధి నిర్ధారణ అయితే ఉచితంగా ఆరు నెలల పాటు మందులు అందజేస్తామని ప్రజలకు వివరించారు. కుష్ఠు వ్యాధిని తొలిదశలోనే గుర్తించి చికిత్స పొందడం ద్వారా వ్యాధి వ్యాప్తిని అరికట్టవచ్చని, సర్వేకు ప్రజలు సహకరించాలని ఆరోగ్య సిబ్బంది కోరారు. కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త గోవర్ధన్, ఆశా కార్యకర్త లక్ష్మి పాల్గొన్నారు.

డ్రైనేజీ సమస్యకు పరిష్కారం..
రోడ్డు పనులకు శ్రీకారం



బొమ్మనహాళ్, సెప్టెంబర్ 24 (సీమవార్త) సాయంత్రం: చాన్నాళ్లుగా రోడ్డు, డ్రైనేజీ ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులకు ఎట్టకేలకు కాస్త ఊరట దొరికింది. బొమ్మనహాళ్ మండలంలో సిమెంట్ రోడ్డు, డ్రైనేజీ పనులు మొదలుపెట్టారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన ఈ పనులతో వానొచ్చినప్పుడు నీళ్లు నిలవకుండా, రోడ్డు మీద నడకకు ఇబ్బంది లేకుండా ఉంటుందని గ్రామస్తులు అంటున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రోడ్లు డ్రైనేజీలు బాగు చేస్తున్నారని గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు కొత్తపల్లి మల్లికార్జున, కే. రవి, జై మల్లికార్జున, భాష తదితరులు పాల్గొన్నారు.

తొమ్మిదవ రోజుమోకాళ్లపై వీఆర్ఏల నిరసన



బొమ్మనహాళ్, సెప్టెంబర్ 24 (సీమవార్త) సాయంత్రం: తమ డిమాండ్లు పరిష్కరించాలంటూ గ్రామ రెవెన్యూ సహాయకులు (వీఆర్ఏలు) చేపట్టిన నిరవధిక సమ్మె తొమ్మిదో రోజుకు చేరింది. గురువారం మోకాళ్లపై నిలబడి అర్ధనగ్నంగా నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి తమ న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని వీఆర్ఏలు కోరారు. సమస్యలు పరిష్కరించే వరకు ఆందోళన కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు అధ్యక్షుడు మారుతి పోతురాజు కీర్తి అరుణ రామకృష్ణ రామంజి ఆంజనేయులు వన్నూరు స్వామి వీరేష్ నాగరాజు ప్రేమ్ చంద్రహాస్ బసయ్య హనుమంతు రవి పాల్గొన్నారు

సమాజం పట్ల అంకితం భావం ఉండాలి.
ఎస్వీ వి ఎమ్ కాలేజీ లో.....జాతీయ సేవా పథక దినోత్సవం



గోరంట్ల సెప్టెంబర్ 24 సీమ వార్త సాయంత్రం. గోరంట్ల పట్టణంలోని శ్రీకృష్ణదేవరాయ జూనియర్ కళాశాల మరియు ఎస్వీ వీ ఎమ్ డిగ్రీ కళాశాలలో సంయుక్తంగా ఎన్ ఎస్ ఎస్ పి ఓ లు ఆజాద్ ,బాలమోహన్ మరియు మోహన్, పర్యవేక్షణలో కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి అధ్యక్షతన జాతీయ సేవా పథకం దినోత్సవం కళాశాలలో ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మరియు ఎన్ ఎస్ ఎస్ పి ఓ లు ప్రసంగిస్తూ భారత జాతిపిత మహాత్మా గాంధీ శతజయంతిని పురస్కరించుకొని 1969 సెప్టెంబర్ 24న భారత ప్రభుత్వం జాతీయ సేవా పథకంలో ప్రారంభించడం జరిగింది. దీని ముఖ్య ఉద్దేశం కళాశాలలో విద్యార్థి దశ నుండే విద్యార్థుల్లో సేవాభావాన్ని పెంపొందింప చేయటానికి సమాజం పట్ల గౌరవం పని పట్ల అంకిత భావం కలిగి ఉండాలని విద్యార్థులకు తెలియజేశారు.క్రమశిక్షణను అలవర్చుకొని గ్రామీణ ప్రాంతాల్లో నెలకొని ఉన్న చిన్న చిన్న సమస్యలను పరిష్కరించుకోవడానికి ప్రతి ఎన్ ఎస్ ఎస్ వాలంటీరు ఒక జట్టుగా ఏర్పడి ఎవరు వస్తారు, ఏదో చేస్తారని ఆలోచించకుండా తమ సమస్యలను తామే ఉన్నదాంట్లో పరిష్కరించుకోగలిగితే గ్రామాలు బాగు చేసుకోవడానికి జాతీయ సేవా పథకం అనేది ఒక వేదిక అవుతుందని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు విద్యార్థిని విద్యార్థులు కళాశాల అధ్యాపక బృందం పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

పోషణ మాసం వేడుకలు నిర్వహించిన అంగన్వాడీ సూపర్ వైజర్



మడకశిర సెప్టెంబర్ 24 సీమ వార్త సాయంకాలం మండల పరిధిలోని ఆమిదాలగొంది సెక్టారు చందకచర్ల గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం లో గురువారం అంగన్వాడీ సూపర్ వైజర్ శ్రీదేవి ఆధ్వర్యంలో స్వర్ణ గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది అంగన్వాడీ సిబ్బంది తో కలిసి గర్భవతులు బాలింతలకు పోషణ పౌష్టిక ఆహారం పై ఆకు కూరలు, పాలు, గుడ్లు, కూరగాయలు పండ్లు తదితర ఆహారం తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో సూపర్ వైజర్ శ్రీదేవి స్వర్ణ గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది అంగన్వాడీ ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గాంధీ ఫోటోతో 9వ రోజు వీఆర్ఏలు సమ్మె



అమరాపురం సెప్టెంబర్ 24సీమవార్త సాయంత్రం మండల కేంద్రమైన అమరాపురంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు వీఆర్ఏలు గురువారం ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం ఆదేశాల మేరకు మండల వీఆర్ఏల సంఘం ఆధ్వర్యంలో గాంధీ ఫోటోకు పూలమాలలు వేసి నివాళులర్పించి 9వ రోజు వీఆర్ఏల సమస్యల పరిష్కారం కోసం సహాయ నిరాకరణ ఉద్యమ పోరాటంలో సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వీఆర్ఏల సంఘం సభ్యులు మాట్లాడుతూ తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ముఖ్యంగా వీఆర్ఏలకు పే స్కేల్ అమలు చేయాలని, అర్హులైన వీఆర్ఏలను పదోన్నతిపై వీఆర్వోలుగా మరియు నైట్ వాచ్మెన్ గా అటెండర్లుగా నియమించాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా నామినీగా విధులు నిర్వహిస్తున్న వీఆర్ఏలను రెగ్యులర్ చేయాలని మండల వీఆర్ఏల సంఘం అధ్యక్షుడు హేమావతి ఈరన్న, ఉపాధ్యక్షుడు దార మాదప్ప, కార్యదర్శి రామచంద్రప్ప, కోశాధికారి హనుమంతరాయ, కార్యవర్గ సభ్యులు కరియన్న, చంద్ర, రమేష్ తదితరులు పేర్కొన్నారు. ప్రభుత్వం తక్షణం స్పందించి వీఆర్ఏల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు

గాళ్ళ సుబ్రహ్మణ్యం పార్థివ దేహానికి.....
ఇటీకింటి కి ఘన నివాళులు.





ధర్మవరం సెప్టెంబర్ 24 సీమ వార్త సాయంత్రం. కాపు, బలిజల ఐక్యత కోసం ఆయన చేసిన పోరాటం మరువలేనిది.జాతీయ కాపునాడు అధ్యక్షులు గాళ్ళ సుబ్రహ్మణ్యం స్వర్గస్తులైన నేపథ్యంలో, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ పలువురు రాష్ట్ర, జిల్లా స్థాయి కాపు సంఘం నాయకులు ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా రాష్ట్ర కాపు నాయకులు ఎమ్మెల్యే బోండా ఉమా మహేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే సామినేని ఉదయభాను, ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ,ఎమ్మెల్యే పంతం నానాజీ తదితరులు పాల్గొన్నారు.రాయలసీమ ప్రాంతం నుంచి ఉమ్మడి అనంతపురం జిల్లా రాయలసీమ కాపునాడు అధ్యక్షులు పూల పాండురంగయ్య, కాపునాడు జిల్లా అధ్యక్షులు ఇటికింటి మహేష్, మాజీ కాపు కార్పొరేషన్ డైరెక్టర్, కాపు సంఘం నాయకులు రాయల్ మురళి, కోల తేజ రాయల్, ఆళ్లగడ్డ రాము, దాసరి రాము, కడప బలిజ సంఘం నాయకులు సి. శశికుమార్, కర్నూలు నాయకులు ఆర్.జె. రామకృష్ణ, హేమలత తదితరులు హాజరై గాళ్ళ సుబ్రహ్మణ్యం భౌతికకాయాన్ని కడసారి దర్శించుకుని ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కాపు, బలిజల ఐక్యత కోసం, వారి హక్కుల సాధన కోసం గాళ్ళ సుబ్రహ్మణ్యం గారు చేసిన పోరాటాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన సేవలు, ఆశయాలు ఎప్పటికీ మరువలేనివని తెలిపారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఈ క్లిష్ట సమయంలో మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుని ప్రార్థించారు.

సమస్యల పరిష్కారం కోసం
వీఆర్ఏలు అర్ధనగ్న ప్రదర్శన



మడకశిర సెప్టెంబర్ 24 సీమ వార్త సాయంకాలం మండల పరిధిలో విధులు నిర్వహిస్తున్న వీఆర్ఏలు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం తహసిల్దార్ కార్యాలయం ముందు అర్ధనగ్న ప్రదర్శన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వీఆర్ఏలు మాట్లాడుతూ తమకు ప్రస్తుత కూటమి ప్రభుత్వం వచ్చిన రోజునుండి ఈరోజు వరకు తమకున్న ఎలాంటి సమస్యలు పరిష్కరించలేదు అని తహసీల్దార్ కార్యాలయం ముందర ధర్నా ద్వారా వీఆర్ఏ లు అందరు నిరసన తెలిపారు. ప్రస్తుతం వీఆర్ఏ ల డిమాండ్లు.గ్రామ రెవెన్యూ సహాయకులకు పేస్కెలు తెలంగాణ మాదిరి ఇవ్వవలెను. అర్హత ఉన్న గ్రామ రెవిన్యూ సహాయకులకు వీఆర్వో ప్రమోషన్లు కల్పించవలెను. వీఆర్ఏలకు అటెండర్ వాచ్మన్ ప్రమోషన్లు ఇవ్వాలి. ప్రమోషన్ కోటాను 30%నుండి 70% కు పెంచాలి. నామినల్ వీఆర్ఏ లుగా పనిచేస్తున్న వారికి రెగ్యులర్ గ్రామ రెవెన్యూ సహాయకులుగా నియమించాలి. పైన తెలిపిన డిమాండ్లను వెంటనే పరిష్కరించి అమలు చేయాలి అని మండల వీఆర్ఏ లు అందరు గురువారం తహసీల్దార్ కార్యాలయం ముందు అర్ధ నగ్న ప్రదర్శన చేపట్టారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏల సంఘం అధ్యక్షుడు బాలకృష్ణ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

వినాయక నవరాత్రి వేడుకలకు హాజరైన టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి



మడకశిర సెప్టెంబర్ 24 సీమ వార్త సాయం కాలం పట్టణంలోని సాయి నగర్, తలారవీధి, ఎన్టీఆర్ సర్కిల్, వాల్మీకి సర్కిల్, శివాపురం, బోయవీధి, మారుతీనగర్ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి గురువారం సందర్శించారు. వినాయక స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరికీ విఘ్నాలు తొలగి, ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, శ్రేయస్సు కలగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు, కార్యకర్తలు, భక్తులు గుండుమల తిప్పేస్వామి కి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు డాక్టర్ శ్రీనివాస్ మూర్తి , రాష్ట్రవకలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, టౌన్ కన్వీనర్ నాగరాజు, ప్రధాన కార్యదర్శి తిమ్మరాజు ,క్లస్టర్ ఇంచార్జ్ రవికుమార్, వాల్మీకి సంఘం అధ్యక్షుడు మోహన్, తెలుగు యువత తాలూకా అధ్యక్షుడు నారాయణ, మూడవ వార్డు టిడిపి అధ్యక్షుడు నరేష్, టిడిపి నాయకులు, మాజీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

Printed, Pulished, Owned by BEEREA ESWARAYYA & Printed at M/S ESWAR Offset Printers D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P.
RNI No: APTEL /25/A2860 & Published at D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P. Editor B. ESWARAYYA Cell :9490860881